ఆంధ్రభూమి వారపత్రిక

ఆదివారం 1-8-1965

కథాగాన ప్రకాశిక

(క్రిందటివారం తరువాయి)

(11)

తాళ ప్రయుక్తి

సూర్యోదయాస్తమయములచే గుర్తింపబడు రాత్రింధివములలో భాగములుగా ప్రహరముహూర్తఘటికాదిగా మేషలవాదికములు తెలియబడుచున్నవి. కనుకనే పూర్వకాలపు వారు కాలసంజ్ఞమండి సంవత్సర యుగకల్పాంతము కాలము విచ్ఛిన్నము గానున్నది, కాలమునకు సూర్యచంద్రాదుల సంచారము ననుసరించి చేయబడిన కాలమానములో సంవత్సరము 365 దినములు 15 గడియల 31 పలముల 34 విపలములు కాలమానము కలదిగా సూర్య సిద్ధాంతమునుననుసరించి చెప్పబడినది. ఇట్లే స్వల్పభేదముతో చాంద్రమాన ముఖ్య సిద్ధాంతములుగుడుచెప్పినవి. ఇవిధముగా నియమింపబడిన సమయముకాగా మిక్కిలి సూక్ష్మ సంవత్సరము ఆరంభమగును. ఇట్లే ముప్పదినముల మాసముతో మాసము, అయనసమయమానముతో వత్సర, దిన, ముహూర్తఘటికాది మేషకాష్ఠా కళాసంజ్ఞలు ఏర్పడినవి, ఇట్టి సంజ్ఞలు కాలము యొక్క సగుణరూపము ఈ సంజ్ఞలు లేనిచో కాలమే అనంతము నిర్గుణమై విరమ బ్రహ్మగా శాస్త్రముచే చెప్పబడెను. ఉపాసక దృష్టిలో అట్టి అవాఙ్మనసంత కాలస్వరూపతో నుండునదే కాళీదేవియనియు, సర్వరూపములును శక్తులును కాలమునందు గర్భితములై యుండును కనుక కాళియే మహాశక్తియనియు, పుంభావోపాసక దృష్టిలో అట్టి కాల స్వరూప పరమేశ్వర తత్త్వమే మహాకాళేశ్వరుడనియు శాస్త్రములచే అనేక విధములుగా నిర్వచింపబడెను.

గాన శాస్త్రమునందును అన్ని శాస్త్రములవలెనే పరమేశ్వర ప్రాప్తి. ఫలముగా నిర్వచింపబడుటయేగాక కాలమానములను చూపు తాళ క్రియలకు ప్రాధాన్యము చెప్పబడినది. కనుకనే.

"తకారశశివకారం శివా" తతఃసంబంధాద్గేణి

తాళః" 'త' కారము శివుడును 'ల' కారము శివదేవియును

ఈ రెండింటియొక్క సంబంధము చెప్పు అర్థమునందు 'అణి' ప్రత్యయము వచ్చి 'తాళ' అనుశబ్దము నిష్పన్నమయ్యెనని కాండిల్య మహాముని వచించెను.

"అదిబ్రహ్మాహ్వ సతలం 'తల' మిత్యుచ్యతే తస్మాత్ తేన నిర్వృత్త మిత్యర్థేణి తాళః"

మొట్టమొదట బ్రహ్మయొక్క హస్తలము 'తలము' అనబడును, కనుక ఆ హస్తతలమునుండి వెలువడినదియను అర్థమున 'అణి' ప్రత్యయమువచ్చి 'తాళః' అనుశబ్దము పుట్టెనని దత్తిలుడు పల్కెను.

'త' కారః సంగీతే పరిశ్రమః తస్య ఆళః పర్యాప్తిర్యస్మాదసౌ తాళః'

'త' కారము సంగీతమునందు వ్యాపబడు సాధనక్రియ! దానియొక్క ఆళః అనగా విడువని పొందిక యుండునట కనుక త—ఆళః—తాళము అనబడునని కోహళుడు వాక్కుచెప్పెను.

'తాళజేన తాన ఉచ్ఛశేతం అతిభూతయతీతి తాళః'

తా అనగా తానమును దెల్పునట్టి శబ్దము అటి తానము (పూర్వప్రయోగ విశేషము)నకుఅలంకారమునుకూర్చునది కనక తాళము అనబడెనని మతంగముని బోధించెను.

'త' కారః శివః అ కారః శక్తిః తతః సంభూత ఇత్యర్థేణి వా తాళః' తలశబ్దస్య అధఃస్వరూప వాచిత్వాచ్చిత స్వాధోవయవ భూతాంఘ్రిద్వయ ఇతి వా తాళః। ముప్రహ్మాచార్యాయాం కీలగౌరావస్కందిన్ ఇతి పదస్య తవల్కారః బ్రాహ్మణేన గౌరావస్కందిన్నితి వ్యక్తత్వే గౌతమదాన పదయోరాలంతత్వే వర్ణగ్రహణేన గౌరావస్కందిన్ ఇతి యథానిరుక్తి తత్ధైవ తళ జ్ఞేనా దివర్ణ గ్రహణాత్ తవకార శళజ్ఞేన అంతవర్ణ గ్రహణాత్ విపలక్ష్యంద్రతయోః సంబంధితివా తళజేన తాండవం లళజేనలయః తయోస్సంబంధితివా తాళః.

'త' అనగా శివుడు 'ల' అనగాళక్తి శివశక్తులవలన సంభవించినదను అర్థమున దీర్ఘ అకారముకలిగి 'తాళము' అయ్యెను. స్వయ, తలమునన అతల వితల సుతల ఇత్యాది శబ్దములవలె ఇంది భాగమును చెప్పునది కనుక శివునియొక్క ఇంది అవయవమయిన కాలి యందు పుట్టినది కనుక తాళ మయ్యెను. ఇంకను, సుబ్రహ్మణ్యాత్మకునందు 'గౌరావస్కందిన్' అనుపదము నకు తవల్కార బ్రాహ్మణము చెప్పినట్లు గౌరావస్కందిన్ అని చెప్పినపుడు ఇంద్రుడని అర్థము చెప్పవలెను। గౌతమదాన శబ్దములలో మొదటియు చివరదియు అక్షరములుకలిపి గౌరా అగును అనగా గౌతమదాన అనియు అవస్కందిన్ అనగా దానిని అక్రమించినవాడనియు అర్థము। అట్లె 'త' అనగా తవమృచే సృష్టింపబడిన మొదటిమూర్తి అకారవాచ్య మార్యుడును, 'ళ' అనగా చివర వర్ణము గ్రహించుటచే చంద్రుడనియు తాళశబ్దమునకు అర్థము మటియు 'త' అనగా తాండవము అనియు 'ల' అనగా లయము అనియు తాండవలయకు సంబంధించిన కనుక తాళము అనబడెనని అంజచేయుడు ఇట్లెన్నయో విధముల వివరీకరించెను.

"తాళక కాలక్రియామానం"

తాళము అనగా కాలమును గుర్తించు హస్తాళంచన ప్రపారచాది క్రియలను కొలుచునది గుని అమరకోశకారుడు చెప్పెను. మటియు అనేకమంది విద్వాంసులు ఈ కాలమునే ఆధారముగా గొని అనేక రీతులుగా తాళ శబ్దమునకు అర్థమును నిర్వచించిరి।

వేదకాలమునతమ్యములు మంత్రోచ్చారణము యొక్క ఉచ్చ అ వృత్తములు హ్రస్వాంగుళి సంకోచ వికోచములతో తెలిసికొని నియమిత సంఖ్యాపూర్వకముగా జపించుట కలదు. మంత్రమును ఉద్దిష్ట సంఖ్యాకముగ ఉచ్చరించుటను మహాద్దులుగానమముగా భావించిరి. కనుకనే మంత్రాధిష్ఠాన దేవతను 'గాయంతం త్రాతి'

"కథాగాన కళాప్రపూర్ణ"
"పండిత హరిదాస హంస"

సాతూరి మధుసూదనరావు

గానము ఛయుళాసి పరిపక్షమగుదియను అర్థమున 'గాయత్రి' యని స్తుతించిరి.

'గై = శబ్దే'చను వ్యుత్పత్తిచే గాన మనగా శబ్దముచేయుట! అది దేవతాస్తుతి విషయమున రూఢమైనది। క్రమముగా వ్యవహారియమ విశేషముచే ఛందోబద్ధముగు గీతికలను తాళలయానుసారి నృత్యవాద్యములతో ప్రయోగించుటచే సంగీతము అనబడెను। గేయములను స్వరకళ్పనముల రీతులతో లయానుబద్ధముగ నుచ్చరించుట గానమనియు, గీతమనియు అనబడును 'సం' అను ఉపసర్గముతోకూడి సంగీతము అను నామము నుపయోగించు వాద్యపరిజ్ఞానమైక భాగాగా మూపయుక్త విశిష్టమైనది। గాన మును కూడ్చుటగాని గీతిగాని చేయవచ్చును సంగీతము పిల్చినపుడే సాధ్యము।

గానానృత్య వాద్యములు సమముగా ముగియుట సమముగా అరంభమగుటయను విధానమునకు మూలమైన కాలమానియతిని లయయందురు। ఇట్టి లయను చూపించు సాధనముగా పంచలోహముతో చేయబడిన రెండు ప్రమితములను వాడుచుండుట సంప్రదాయముగ నుండెను।

లయను జతిపిడిచేయు సాధనము తాళమనియు కాలమానము లయ యనియు ఇవ్వటికి తెలిసికొంటిమి

కాచతాళ ప్రమితము నొకదానిని పెదను ఒకదానిని క్రిందమంచిమోయింపుటకు వీలుగా తాళమాత్రములను కుడిచేతను ఎడమచేతను పట్టుకొనుట అచారము. ఒక తడవ కొట్టి పైదానిని పైకెత్తుచో ధ్వనితరంగము లుద్భవించును. మఱుల ఘాతవేయుటలోవలె అధ్వనితరంగములన్నియు విరమించు కాలము విలంబకాలమగును. ద్విమాత్ర కాలమాగి సరల ఘాతవేయుచో అది మధ్యమ కాలమగును ఒకే మాత్రకాలమాగి ఘాతవేయుచో అది దృతకాలము అనబడును। తాళములను మొదట ఎంత సరళికి ఘాతవేయునో రెండవ వర్ణయమునకు అట్లేఅనేకపర్యాయము లును ఎతి తాళ ఘాతవేయుచో అది కాల ఘామ్యముచే ఏకతాళ మనబడును.

ఏకతాళమున తాళఘాతకునుఘాతకును మధ్యనుండు మాత్రకాలమునుబట్టి జాతులు అను పేరున అయిదు విధములుగా లయ చెలియబడుచున్నది। పాత ఒక మాత్రకాలము. ఇదిగాక రెండు మాత్రలకాలమాగిమరల ఘాతవేయుచో మొదటము మూడు మాత్రలకాలమై అదితిశ్ర జాతి ఏకతాళము అనబడును। తాళఘాత పిదప మూడు మాత్రకాలమాగి మఱల ఘాతవేయుచున్నచో అది చతురశ్రజాతి లఘువు అనబడును। అట్లే సాతళో అఱుదు మాత్రకాలమఱల ఘాతవేయుటలోవలె ఇమిడియున్నచో దానిని ఖండజాతి లఘువందురు। ఇట్లనుటకు కారణమేమన సమముగానుండు బాలుగు మాత్రల కాలముతో మఱియొక మాత్రకాలము అధికముగ ఖండమై అతికినట్లుండుటచే ఖండజాతియనియ్యెను। ఇక తాళఘాతలు ఏడు మాత్రల కాలము గర్భితముగానున్నచో అది మిశ్రజాతి లఘువు అనబడును। త్రిశ్రజాతి మూడు మాత్రలును చతురశ్రజాతి బాలుగు మాత్రలును మిశ్రితమై వెలసినది కనుక మిశ్రజాతియనుట అన్వర్థము। ఇట్లే బాలుగు మాత్రలు కలిగిన చతురశ్రజాతియు అయిదు మాత్రలు కలిగిన ఖండజాతియుకలిసి మొత్తము తొమ్మిది మాత్రలు గర్భితమైనకాలము సంకీర్ణజాతి లఘువు అనబడును। ఇందు మూడు త్రిశ్రజాతుల కాలము కూడ గర్భితము కనుక సంకీర్ణజాతియనుట పార్థక్యము।

ఇట్లు అయిదు జాతుల లయులు ఏకతాళమునందే యుద్భవించుటచేతను ఏకమాత్రతాళములుగానిదిమాత్రకాలముగాని కలిగిన ఏకతాళయే ఇతరములగు ధ్రువ, మఠ్యరూపక ఝంపాతితువుటాట తాళలయలందు ఇమిడియుండుటచేతను ఏకతాళము బాలుగుమాత్రల కాలమున కనుకుచో అందు ఒకటిగాను, రెండు మాత్రలుగాని గర్భితములై అవిచ్ఛిన్నముగ నుండుటవల్ల ఏకతాళమునకే అదితాళమనియు మఱియొక పేరు। ఇట్టి జాతి విశేషములతోగూడిన తాళములను పన్నువిధములుగా శాస్త్రజ్ఞులు నిర్ణయించిరి.

1 ధృవతాళము :-

1 లఘువు 0 ద్రుతము 11 రెండు లఘువు వేయుట ఈ తాళమునకు సంజ్ఞలు లఘువసగా 3, 4 5. 7 9 మాత్రలలో ఏదో ఒక సంఖ్యమ నియమముతో సమముగా దెల్పుతాము. ఉదాహరణమునకు ఘాతవేసికాల సామ్యముగా మూడుమాత్రలు కనిష్టక, అనామిక మధ్య మాంగుళులతో అంగుష్టముతో యోగించవేసినగాని, అట్లె కాచతాళము పైన తదోర్యోగముతోగాని తెక్కించుచో అది చతురశ్రజాతి లఘువగును. ధృవతాళమున లఘువునకు పిమ్మట ధృతమున్నది. ధృతము రెండు మాత్రకాలముకలది ఘాతవేసి హస్తసమువిప్పి తాళమున విడుచుట (విరోచము) మఱల బాలుగు మాత్రల కాలము గుర్తించువిధమున పైనచెప్పినట్లు రెండు తడవలు లఘువు ఉపయోగించుటవలన ధృవతాళము ఒక అవృత్తమైనట్లు తెలియవలెను. ఇట్లు గేయమునందు ఎన్నియో తాళావృత్తము లుండును జాతి భేదముచే ఈ తాళము 5 విధములు. భరత, దత్తిల అంజనేయులు ఈ తాళమును గుర్తించిరి.

ఏతాళమునందు లఘువు ఎన్ని మాత్రలు కలదిగానుండునో ఆతాళము ఆ జాతికి సంబంధించిన తాళమగును ఏతాళమునగాని మొదటి లఘువు "ఏ జాతిలో నుండునో తక్కినవియు అట్లె" మత్యతాళము;-(101) ఒకలఘువు ఒక ధృతము మఱల నొక లఘువు అంగ సంజ్ఞలుగా కలిగియున్నది। జాతిభేదముచే ఇది 5విధములు మతంగ అర్జున కోహళులు ఆచార్యులు. రూపక తాళము:-(01)ఒకధృతము ఒకలఘువు అంగములుగా కలిగినది. మొదట రెండు మాత్రల కాలమును దెల్పు అంగసంజ్ఞతో ఆరంభమయి లఘువుతో అంతమగును। జాతిభేదముచే ఇదియు 5 విధములుగ నుండును।

లఘువుగానిద్రుతముగానో మరేదిగాని ఘాతతో ఆరంభింపబడును, అంతవేయ, ఆకస్మ్య, యాజ్ఞవల్క్యులు ఆచార్యులు.

ఝంపాతాళము:-(1c0) ఒకలఘువు ఒక అనుద్రుతము (ఒక మాత్రకాలము) మఱియును ఒక ద్రుతము అంగసంజ్ఞలుగా వెలయుతాళము, తాళఘాతతో ఆరంభించి లఘుమాత్రకాలమునుచూపి పుఱల ఘాతవేసి వెంటనే ఘాతతో ఆరంభించి ద్రుతకాలము చూపుటయని తాత్పర్యము, ఇదియు జాతిభేదముచే 5 విధముగా నుండును నందికేశ్వర భరతశాస్త్రకులు దీనిని ప్రయోగించిన ఆచార్యులయిరి।

కాలసామ్యముగ జాతి తాళంగా ప్రయోగము అభ్యాస పాటవముచే సులభమగును. అప్పుడు తాళాళలయ స్థిరమైనదగును

త్రిపుట తాళము:-(100) ఒక లఘువు రెండు ద్రుతములుఅంగసంజ్ఞలచే గుర్తింపబడినది, ఇది చతురశ్రజాతి త్రిపుటయగుచేని ఆది తాళము యొక్క లయతో సమాన భావముతోనుండును, ఇదియు జాతిభేదముచే 5 విధములుగ నుండును. రావణ, చతుర్ముఖ, శంఖ పాలులు ఈ తాళమునకు ఆచార్యులు

తాళమునకు అనుసరించుచుండు ఇతడు వేయురీతి పరిణామనడని నిర్ణయించుటకు సంగీతాధ్యయము కలిగినవాడే అధికారము కలవాడు.

ఆటతాళము:-(1100) రెండులఘువులును రెండు ద్రుతముగల తాళము ఇదియు జాతిభేదముచే 5 విధములుగా నుండును. బలి, దేవేంద్రకుమారస్వాములు ఈ తాళమునకు ఆచార్యులు. ఇట్లు సప్త (7) తాళములు పంచ (5) జాతిభేదములచే 35విధములయ్యెను.

ఉదాహరణము :- చతురశ్ర జాతి త్రిపుట తాళమునకు ఒక లఘువు రెండు ద్రుతములుండి ఆ లఘువు నాలుగు మాత్రలు కలియుండును కనుక రెండు ద్రుతములు నాలుగు మాత్రలు కలిగినది కనుకను మొత్తము 8మాత్రల కాలమానముగల తాళమగును.

త్రిశ్రజాతి త్రిపుటకు 8మాత్రలుకల లఘువు 4 మాత్రల ద్రుతములు కలిసి 7మాత్రల కాలమానముగల తాళము అగును ఇట్లె సంకీర్ణ జాతి ధ్రువ (1011) అంగసంజ్ఞలు కలదికనుక లఘు 2 ద్రుతము 2 లఘు 2 ద్రుతము 2 = 29 మాత్రలు గల తాళమగును.

త్రి	త్రిపుట	7	మాత్రలు
చ	,,	8	,,
ఖం	,,	9	,,
మి	,,	11	,,
సం	,,	13	,,
త్రి	ఆట	10	,,
చ	,,	12	,,
ఖం	,,	14	,,
మి	,,	18	,,
సం	,,	22	,,
త్రి	ఝంపా	6	,,
చ	,,	7	,,
ఖం	,,	8	,,
మి	,,	10	,,
సం	,,	12	,,
త్రి	రూపక	5	,,
చ	,,	6	,,
ఖం	,,	7	,,
మి	,,	9	,,
సం	,,	11	,,
త్రి	మఠ్య	8	మాత్రలు
చ	,,	10	,,
ఖం	,,	12	,,
మి	,,	16	,,
సం	,,	20	,,
త్రి	ధృవ	11	,,
చ	,,	14	,,
ఖం	,,	17	,,
మి	,,	23	,,
సం	,,	29	,,
త్రి	ఏక	3	
చ	,,	4	
ఖం	,,	5	
మి	,,	7	
సం	,,	9	

ఇట్లు 35 భేదములు కలిగిన తాళములు కర్ణాటక సంగీత శాస్త్ర

(మిగతా 5వ పేజీలో)

కలలో దొంగలు

వుగా. గాలాడంగా శకిలాన్నంతా నవ్వుతున్న కళ్ళతో చూసి పకపకా నవ్వింది

"సుజా! అబ్బ ఎంత అందంగా తయారయ్యావే. రెండేళ్ళకే ఈ అందమైన ఖుజాలూ. గుండ్రంగా శంఖంలాంటి మెడా ఆపిల్ పళ్ళలాంటి బుగ్గలూ. నీలోత్పల నయనాలూ ఇంకా—అ! ఈ ఎత్తై ....అంటూ సుజాతను గట్టిగా కౌగిలించుకొంది జాహ్నవి

"అబ్బ! సిగ్గులేదే అదీబజార్లో అపుడే కవయిత్రి తెలివంతా నా మీదే వెళ్ళబోస్తున్నవ్! పద" అంటూసామానుతో లోపలికి దారితీసింది. 'నీ కెందుకే ఖర్మ—వెంకయ్య' అని కేక వేయగానే పని మనిషి వెంకడు సామాను అందుకొని లోపలికెళ్ళాడు.

"సుజా! స్నానం అదీ ముగించురా! ఈ లోగా టిఫిన్ వగైరా చూస్తాను—అంటూ సుజాతను పంపించి తాను పర్చాట్లు చేయడానికి వెళ్ళింది జాహ్నవి.

స్నానంచేసి విశ్రాంతిగా టిఫిన్ తింటూ కూర్చున్నారు. జాహ్నవి కొత్తగా పబ్లిష్ అయిన తన నవలగురించి. మధ్య మధ్య శ్రీ వారి శ్యాంపుల గురించీ గబగబా చెప్పుకొంది సంతోషంగా—

సుజాత ఏదో ఆలోచిస్తూ గదినంతా పరికిస్తోంది... సారీ! అది డైనింగ్ హాల్. తళతళలాడుతున్న రెండు బల్లలూ ఖరీదైన పోఫాలంటే మళాన్నిచ్చే కుర్చీలూ. ముందు మెరిసిపోయే సీల్ పేటు ఇల్లీ వగైరా టిఫినుంటుందనుకుంటే బ్రెడ్డూ, బటర్, ఇంగిరెన్నెలో తేనె కోసుకు తినేందుకు పైపూ, ఫోర్కూ....చూడటానికీ, ఆలోచించటానికీ కావలసినంత సామగ్రి

"సుజా! పెళ్ళాడుదు కేసుకుంటావ్" నవ్వుతూ జాహ్నవి అడిగే సరికి సుజాత ఒక్కసారిగా ఉలిక్కిపడి తేరుకొంది

"ఓహో! పెళ్ళా! జా! కొంచెం ఓపిక మొగున్ని చూపెడ్డూ కట్టుకుంటాను' అంది నవ్వుతూనే, సుజాతకు జాహ్నవిని తెలిగా 'జా!' అని పిలవటమే ఇష్టం.

"చూసిపెట్టటమేమిటే రేపే స్వయంవరం చాటింపిస్తా ఇక చూసుకో. దేశదేశాల యువరాజుల మధ్యనుంచి.... జా జాకుగా, హంపలా, జలతారు కుచ్చెళ్ళు పారాడుతుండగా. కనుకొపల్లోంచి దొంగచూపులు చూస్తూ...." అని ఇంకా ఏమో అనబోతూన్న జాహ్నవిని మధ్యలోనే ఆపి 'జా నిజంగా నీకు పట్టిన అలాంటి అదృష్టం వాకెపుడేనా పడ్తుందా....' అనగా అంది సుజాత

"సుజా! నేను మాత్రం స్వయంవరంలోని రాజకుమారుడిని చేసుకున్నానా అయినా ప్రేమించి తర్వాతే అనుకో పెళ్ళి చేసుకున్నాను .... నీవేమో అగ్రాలో అమర ప్రేమికుల దివ్య చిహ్నం తాజ్ మహాల్‌ను చూస్తూ తిన్నాయ రాలివై ....."

"జా! ఏమన్న చంపకే....పెళ్ళయిన తరువాత అవకాశం దొరకదనీ, అదిగాక అంతమంది ప్రెండ్సు మధ్య ఎక్స్ కర్షన్ మళ్ళీ మళ్ళీ రాదనీ...."

"పోవే! నీవు మరి సిరియస్ మనిషివి....వద్దే! ఊరోజు నీవొస్తున్నావని పిక్చర్ ప్రోగ్రాం వేశాం... శ్రీవారు ప్రభాకర్ గారింట్లో మన కోసం బెయిట్ చేస్తుంటారు అంటూ లేచి లోపలికెళ్ళి ఈపారి జ్యాగ్ తెచ్చుకొంది ఇంతవరకూ ఆలోచనల్లో పడ్డ మతమవుతూ సరిగా చూడని సుజాత జాహ్నవినిని పరికించి చూసింది.

చంద్రబింబంలా వెలిగిపోయే ముఖం మీద నీలాల కుంతలాల విలాస వాట్యం

ముదిగొండ సాలగ్రామ

కోసిన వజ్రంలా వెలిగే నొసటిమీద నయాపైసా సంత ఎర్రని బొట్టు నాలుగ్గా ఉన్న పొడుగాటి జడ. నిండుగా ఉన్న బుగ్గలు, మోచేతులవరకూ ఉన్న జరీ అంచుల జాకెట్టు, అంచులేని పైలాన్ చీరలో దేవతలాగా వెలిగిపోతోంది. ఆమెలో కన్పించే ఆ ప్రశాంతత 'శాంతి యగ యగాలుగా పరిక్షిస్తున్నదని దీని కావమేనేమో' అని ప్రతి యువకుని తికమక అనిపింప చేస్తుంది

సుజాత అవుపోలేక పోయింది అనందో దేగ్రేగాన్న.

'జా.' ఈపారి నిన్ను.... అంటూ జాహ్నవిని గట్టిగా విడవకుండా కౌగలించుకుంది

'ఛీ' ఏమిటే మోటు పరవశం.... అంటూనే పురుషస్పర్శలేని సుజాత చెక్కిళ్ళను తమా గబగబా ముద్దు పెటుకొంది.

"అమ్మాయ్! ఇది బాగానే ఉంది.... ఇంక ఒకటే తక్కువ....' అంటూ చెంపల్ని తుడుచుకుంది సుజాత.

"బ్యూటిఫుల్!.... ఎలిగెంట్!" అనే మాటలలో జాటు పరవశానవ్వులు విన్పించాయి ఇద్దరూ వెనక్కు తిరిగారు.

"హాలో ప్రభా! ఎ హాపీ అండ్ జాయ్‌ఫుల్ కంపనీ.... కమాన్!" అంటూ జాహ్నవి పొడుగ్గా బలంగా ఉన్న ఓ యువకుడితో కరచాలనం చేసింది .... ప్రక్కనున్న యువకుడు తదేకంగా సుజాతనే చూస్తున్నాడు

"ఆ! మరచిపోయాను ఈమె మిస్. సుజాత ఎం ఎస్సీ సుజా' వీరు శ్రీవారు సుధాకర్ ....ఈ లాంగ్ ఫెలో వేజాక్టర్ ప్రభాకర్!"అంటూ పరిచయం ముగిస్తే సుజాత నమస్తే!' అని ముక్తసరిగా ముగించింది. ఆ అంతాన్ని

సుజాతనే చూస్తున్న మగాళ్ళిద్దర్నీ 'వెళ్దామా!' అంటూ కదిలించింది జాహ్నవి.

"నా కారు...." అంటూ అగిపోయాడు ప్రభాకర్.

"అలా అయితే జంటలుగా విడిపోదాం... ఏం సుజా! నీకభ్యంతరమా!" అంది జాహ్నవి

"జాహ్నవీ! అలా అడుగుతే ఏం చెప్తుంది నీ వర్థం చేసుకోవాలి గానీ, నేనూ, ఆమే లేకపోతే వస్తాం ప్రభాకర్ నీవూ వాగుడు కాయలు కలవంది.... మాకూ కొంచెం క్రొత్త వాళ్ళం కమ్మకమట్టాడుకోవటానికి అవకాశముంటుంది!" అన్నాడు సుధాకర్.

సుజాత ఎప్పుడో ఉక్కిరిబిక్కిరి అయిపోయింది. తేరుకొనేలోగా ప్రభాకర్, జాహ్నవి వెళ్ళిపోయారు.

ఫ్రంట్ డోర్ తెరచి 'కమాన్!' అంటున్నాడు సుధాకర్ ఇక తన్నట్టు తెరుగ్గా కూర్చుంది.

ఇద్దరూ విద్యావంతులే కనుకమాటలు కలిశాయి హృదయపూర్వకమైన సంభాషణలెప్పుడూ ఒకర్నొకరు అర్థం చేసుకునేందుకు తోడ్పడతాయి సుజాత పరిచయం ఏర్పడింది.

"హాలో! ప్రభా! ఎ హాపీ అండ్ జాయ్‌ఫుల్ కంపనీ.... కమాన్!" అంటూ జాహ్నవి పొడుగ్గా బలంగా ఉన్న ఓ యువకుడితో కరచాలనం చేసింది .... ప్రక్కనున్న యువకుడు తదేకంగా సుజాతనే చూస్తున్నాడు

"ఆ! మరచిపోయాను ఈమె మిస్. సుజాత ఎం ఎస్సీ సుజా' వీరు శ్రీవారు సుధాకర్ .... ఈ లాంగ్ ఫెలో వేజాక్టర్ ప్రభాకర్!"అంటూ పరిచయం ముగిస్తే సుజాత నమస్తే!' అని ముక్తసరిగా ముగించింది. ఆ అంతాన్ని

సుజాతనే చూస్తున్న మగాళ్ళిద్దర్నీ 'వెళ్దామా!' అంటూ కదిలించింది జాహ్నవి.

"నా కారు...." అంటూ అగిపోయాడు ప్రభాకర్.

"అలా అయితే జంటలుగా విడిపోదాం... ఏం సుజా! నీకభ్యంతరమా!" అంది జాహ్నవి

"జాహ్నవీ! అలా అడుగుతే ఏం చెప్తుంది నీ వర్థం చేసుకోవాలి గానీ, నేనూ, ఆమే లేకపోతే వస్తాం ప్రభాకర్ నీవూ వాగుడు కాయలు కలవంది.... మాకూ కొంచెం క్రొత్త వాళ్ళం కమ్మకమట్టాడుకోవటానికి అవకాశముంటుంది!" అన్నాడు సుధాకర్.

సుజాత ఎప్పుడో ఉక్కిరిబిక్కిరి అయిపోయింది. తేరుకొనేలోగా ప్రభాకర్, జాహ్నవి వెళ్ళిపోయారు.

ఫ్రంట్ డోర్ తెరచి 'కమాన్!' అంటున్నాడు సుధాకర్ ఇక తన్నట్టు తెరుగ్గా కూర్చుంది.

ఇద్దరూ విద్యావంతులే కనుకమాటలు కలిశాయి హృదయపూర్వకమైన సంభాషణలెప్పుడూ ఒకర్నొకరు అర్థం చేసుకునేందుకు తోడ్పడతాయి సుజాత పరిచయం ఏర్పడింది.

కథానిక

మిత ప్రవర్తన, సహజమైన సౌందర్యం సుధాకర్‌ను బాగా ఆకర్షించాయి

"సుజాతా వాకురించి కొంచెం చెప్పు కోవాలి జాహ్నవి మనిద్దరమిలా బోవటానికి అనుమతించటంలో ఉద్దేశం, నేను మీలాంటి స్త్రీలను గౌరవించటం నేర్చుకోవాలని. ఏదేలాఉన్నా వాలో స్త్రీ అంటే అంతులేని ప్రేమా. జాలీ కల్గించింది....నాకిపుడు అడవాళ్ళంటే పూజ్యభావం. సుజాతా! త్వరగా వెళ్ళి చేసుకోండి పుష్పం పూజకు సకాలంలో అందాలి!" అన్నాడు కుడిచేత్తో స్టీలింగ్ పట్టుకొని ఎడంచేత్తో సిగరెట్ పొగ రింగులుగా విడుస్తూ.

సుధాకర్ మాటల్లో ఏదో కొన్న త్వమూ నిగూఢతా కన్పించాయి, సూటిగా, పరికించాసూసింది అతన్ని.

జాహ్నవి తనపుస్తకాల్లో మగాళ్ళని అంతఅందంగా ఎలాచిత్రించగల్గేదో అర్థమయింది "సుధాకర్ నిజంగా ఎంతఅందగాడు....జాహ్నవి అదృష్టవంతురాలు!, అనుకొంది ఎందుకో ఆమాటే పైకి అనాలనిపించి, అనేసింది.

సిగరెట్‌ను విడిచిన పెదవులపైన దరహాసరేఖ మెరసింది.....

"స్త్రీ ప్రేమకాంక్షించిన ప్రతిమగవాడూ అదృష్టవంతుడే....అలాగే స్త్రీలూ అని మాత్రం నేననుకోను."

"ఏం? ఎందుకని?"

"జాహ్నవి నడిగితే చెప్పకల్గుతుందేమో!"

కారు ఆగింది. "....మరి.... జీవితంలో అనుభవాలు కరువైనవారు ఒక్కసారిన్ని జీవితానుభవింపనం ఒక్క మధురస్మృతి కోసం సర్వస్వాన్నే వెచ్చించి అదేఅదృష్టమని తృప్తిపడేవాళ్ళు...."

"... మానసిక జీవులు.... భౌతికంగా విరక్తి కలిగినవారు... ఇంకా చాలు వదండి" అంటూ జాహ్నవి ప్రభాకర్ లతో హోల్లోకి దారితీశాడు.

చిత్రం చూస్తున్నంత సేపూ జాహ్నవి చాపల్యాన్ని గూర్చి సుధాకర్ మాటల గురించీ ఆలోచిస్తోంది సుజాత....ఇంటర్వల్‌లో జాహ్నవిని వేపు చూసింది

సుధాకర్ ఆమె వైపునికి తలాలించి నిద పోతున్నాడు జాహ్నవి కూడా ఇచుమించు అదేస్థితిలో అవకిస్తోంది ఆ దృశ్యం సుజాత మనస్సును పూర్తిగా కలచివేసింది. ఆస్థితిలో ప్రభాకర్ ఉనికి కూడా గుర్తుకురాలేదు సుజాతకు.

రాత్రి ఎడుకునేముందు "జాహ్నవీ! మీవారికి ప్రేమిస్తానేమోనని భయంగా ఉంది!" అంది సుజాత అది పీరియస్ గానూ కాదూ హాస్యంగా అంతకంటే వారు తరువాత అలా ఎందుకన్నానా. ఎలాఅంటగలిగాను అర్థంకాకపోయింది

(మిగతా 5వ పేజీలో)

విప్లవ వీరుడు బటుకేశ్వర దత్

శ్రీ విజయకుమార్ సిన్హా భగత్ సింగ్ సహచరుడు, ఒకరుకుట్రకు నాయకుడుగా ఆరోపించబడి శ్రీ సిన్హా అజన్మ కారాగార శిక్షకు గురయ్యారు. చిన్న నాటి నుండి దత్తాతో సహవాసం చేసిన శ్రీ సిన్హా స్వర్గీయ బటుకేశ్వర్ జీవిత విశేషాలను యీ వ్యాసంలో వివరిస్తున్నారు.

దీర్ఘకాల అనారోగ్యం కారణంగా బటుకేశ్వర్ దత్తా యీ వారం ఢిల్లీలో స్వర్గస్థులైనారు. హైదరాబాదులో నివాసమేర్పరచుకోవడానికి ఢిల్లీని వదులుతూ ఆముందు రోజే నేను దత్తాను హాస్పిటల్ లో కలువడంజరిగింది మేము మాపూర్వపు రోజులను గురించి స్వాతంత్ర్య సంగ్రామ కాలంనాటి పవిత్రమైన రోజులను గురించి మాట్లాడుకున్నాము, ఆకడాన దత్తా అంతిమ సమయం ఇంత దగ్గరలో ఉందని నేను ఎంత మాత్రం ఊహించలేదు.

ఆయన మరణంవల్ల ప్రజల్లో పెల్లుబికిన దుఃఖం హృదయాన్ని కలచివేసింది అన్ని వర్గాల రాజకీయ నాయకులు అన్ని పత్రాలు, అందరికన్న మిన్నగా సామాన్య ప్రజలు ఆయనకు జోహారు లర్పించారు.

అంతిమ కోరిక

జన్మస్థలమైన కాన్పూరులోనూ మొన్న, మొన్నటిదాకా నివసించిన పాట్నాలోనూకాక, ఫిరోజ్‌పూర్ లో సర్దార్ భగత్ సింగ్ యొక్క శాశ్వత విశ్రాంతి స్థలానికి దగ్గరగా తన మృతదేహాన్ని సమాధిచేయవలెనని దత్తా అంతిమకోరిక లాహోరు కుట్రకేసులో నిందితులుగా ఉరిశిక్ష విధింపబడిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల మృతదేహాలు యిదే స్థలంలో 1931 వ. సంవత్సరం మార్చి 24 వ. తేదీన కిరోసిన్ మాటలో నిప్పంటించబడింది. ఆ వీరులకు పత్రజలు తమ నివాళులను అర్పించుకొనే అవకాశం గలుగకుండా చేయడానికి సగంగూడా కాలేశాలని వారి మృత దేహాలను ఆ చీకటి రాత్రే పోలీసులు నీళ్ళలోనికి త్రోసివేశారు.

పోయిన బుధవారం దత్తా మృతకాయమును యిక్కడ సమాధిచేయబడినప్పుడు యిక్కడ ఉన్న ఆల్ ఇండియా రేడియో పత్రేత్యేక విలేఖరి నాటికి నేటికి గలిగిన భేదాన్ని మార్పును స్పష్టంగా గమనించారు. ఈ పారి విచారగ్రస్తులైన పత్రజలు వేల సంఖ్యలో గుమిగూడుటను, ఫిరోజ్‌పూర్ దుకాణాలన్నీ మూసివేయబడుటను. జంచాబాద్ నివాసులు గాలిలో పత్రిధ్వనించాలన్న ఆల్ ఇండియా రేడియో విలేఖరి గుర్తించారు, ఇద్యాళ్యాలు, వాతావరణము పరదేశ పరిపాలనకు విరుద్ధంగా కొనసాగిన స్వాతంత్ర్య పోరాటాన్ని జ్ఞాపకం చేసినవని ఆయన వ్యాఖ్యానించారు. ఆ

ఈవారం గ్రహబలం

1-8-1965 నుండి 7-8-1965 వరకు

రచన: ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ చిక్కడపల్లి మెయిన్ రోడ్, హైదరాబాద్ -20

మేషం

(అశ్విని, భరణి కృత్తిక 1)

ఈ వారం అత్యధిక భాగం మీకు అనుకూలంగా ఉండగలదని చెప్పవచ్చు. ఆర్థిక వ్యవహారాలలో ఏలాంటి ఇబ్బందులు లేక మనస్సు నిలకడగా గడవగలదు. మీ వృత్తి, ఉద్యోగ వ్యాపారాలు పురోభివృద్ధి పొంది ప్రయోజనాన్ని పొందగలవనే చెప్పే వీలున్నది. మీ కుటుంబంలోని వ్యక్తులతో అనుకూలత గలిగి గురువారం వరకు ఆనందంగా కాలం గడవగల వీలున్నది. మీ మిత్రులూ, బంధువులూ మీ కార్యకలాపాలలో ప్రోత్సాహాన్నిచ్చి, అవసరసమయాలలో సహాయం అందజేసి మీకు విజయాన్ని చేకూర్చి వంతోష పరచగలరు. అయితే వారాంత్యభాగం మీ నేమ్యాతం అనుకూలంగా ఉండగల అవకాశంలేదు. సర్వ వ్యవహారాలలోనూ ఈ రోజుల్లో కడుజాగ్రత్తగా మెలగటం చాలా అవసరం. లేనిచో ఇబ్బందులు పాలు కావలసి రావచ్చు. మీ ఆరోగ్యం పరంగా ఈ వారం అంతాగూడా శ్రద్ధ చూపటంమేలు. వారాంత్య భాగంలో మీ కుటుంబంలోని వ్యక్తుల ఆరోగ్యం చెడకుండా జాపాడుకోటం అవసరం. మీ కుటుంబవ్యక్తుల ఆరోగ్యం విషయంలో గూడా కొంతశ్రద్ధ చూపవలసిరావచ్చు.

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి మృగశిర 1 2 పట్టుదలతో మీ ప్రయత్నాలలో ముందడుగువేయండి. కష్టము తప్పక పోవచ్చు. కాని విజయం పొందగలరని దృఢంగా చెప్పవచ్చు. అయితే వారారంభంలో రెండు రోజులు మీకు వ్యతికిత్తమై అటంకాలను కలుగ జేయగల్గి ఉన్నది. ప్రయాణాలలోగాని మరియంత్ర పరికరాలను ఉపయోగించేటప్పుడుగాని ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండటం చాలా అవసరం. అవసర సమయాలకు ఎప్పటికప్పుడు డబ్బు మీ చేతికందుకూండటం వల్ల మీ కార్యవసరాలకుగాని. మరి యితర ప్రయోజనాలకుగాని ఇబ్బంది పడవలసిన అవసరంలేకుండా సుఖంగా గడపగలరు మీ వృత్తి ఉద్యోగవ్యాపారాలుగూడా అభివృద్ధి పొంది లాభాలను తెచ్చిపెట్టగలవు స్వేచ్ఛలేమను, కోర్టు వ్యవహారాలు ఉత్తరార్థంలో ప్రయోజనం పొందగల సావకాశంఉంది ఎవో కొన్ని అభిప్రాయ భేదాలు కలుగటం వారారంభంలో తప్పనిసరే అయినా క్రమక్రమంగా రోజులు గడిచేకొద్దీ వాటంతటవే సమసిపోయి మీ కుటుంబ వ్యక్తులతో సుఖంగా గడపగలరని చెప్పవచ్చు. ఈ వారం మీ బంధు మిత్రులు మీ కార్యకలాపాలలో సహకారాన్నిచ్చి తృప్తి పరచగలరు. వారారంభంలో మీ పిల్లల ఆరోగ్యం విషయమై శ్రద్ధ చూపటం అవసరం కాగలదు శుక్ర శనివారాలలో సంతోషదాయకమైన ప్రయాణం కలుగవచ్చును.

మిథునం

(మృగశిర 3,4 ఆర్ద్ర,పునర్వసు 1 2 3 పాధ్యమైనంతవరకు మీ ముఖ్య కార్యాలను మరో వారానికి వాయిదా వేసికోటం మంచిది.వారాంత్యభాగంలో రెండురోజులు మాత్రమే మీకు అనుకూలంగా ఉండగల అవకాశంఉంది మీరు సహనం వహించి జాగ్రత్తగా ఉండటం మంచిది. తొటివారితోగాని పై అధికారులతోగాని వ్యవహరించేటప్పుడు కడు మెతుకువగావ్యవహరించి వివాదపడకుండా మెలగటం అవసరం. ఖర్చులభారం అధికం కావటంవల్ల కావలసిన డబ్బు వేళకు చేతికందక పోవటవల్ల గృహావసరాలకు సహితం ఇబ్బంది పడగలవని రావచ్చు ఆర్థిక లోపంవల్ల మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు గూడావురోభివృద్ధి పొందజాలక విచారంకలుగజేయగల అవకాశంఉంది స్వేచ్ఛలేమనుకూ కోర్టువ్యవహారాలకుదూరంగావైతొలగి ఉండటంమేలు. గృహ విషయాలలో ఏవో చిక్కులు గలిగి కుటుంబ వ్యక్తులలో సామరస్యం కుదురక సుఖంగా గడపగల అవకాశంలేదు బంధుమిత్రుల సహాయాన్నపేక్షించక పోవటం మంచిది. ఈ వారం అంతా మీ ఆరోగ్యం, మీ కుటుంబ వ్యక్తుల ఆరోగ్యం విషయంపై తగుశ్రద్ధ చూపటం చాలా అవసరం.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష)

ప్రతి విషయాన్ని జాగ్రత్తగా ఆలోచించి కార్యరంగంలో కాలుపెట్టటం మంచిది. ఆలోచితంగా, త్వరపడిచేసే పనులు ఇబ్బందులపాలుచేయటం తథ్యం. మీ ముఖ్యమైన కార్యాలను వచ్చేవెలుకు వాయిదా వేసికోటం మంచిది కావచ్చు వారారంభంలో రెండు రోజులు మినహా మిగతారోజులు మీకు అనుకూలము. అర్థికంగా ఈ వారం పరమంత మంచిదిగాదు. గృహావసరాలకు సహితం చిక్కు పడవలసి రావచ్చు మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు కొన్ని అటంకాలు పొంది ముందుకు సాగలేక మీకు వ్యతిరేకతలుగకలేయచ్చు స్వేచ్ఛలేమను, కోర్టు వ్యవహారాలు వారారంభంలో లాభకారి కాగల అవకాశం ఉంది మీ గృహ వాతావరణం సమస్యాపూరితమై మీకు సుఖంగా గడవగల అవకాశం లేదు. మీ ముఖ్య బంధుమిత్రులు గూడా వేళకు సహాయం అందజేయ లేకపోవటం మూలాన మీ కార్యక్రమాలాపాలో కొంత బాధపడవచ్చు. మీ కార్యక్రమాలాపాలలో ప్రగతి పొందే క్రమంవల్ల మీ ఆరోగ్యం దెబ్బతినవచ్చు కాబట్టి జాగ్రత్త తీసికోటం మంచిది. మీ పిల్లల ఆరోగ్యం పరంగూడా తగు శ్రద్ధ చూపటం మేలు.

సింహం

(మఖ పుబ్బ, ఉత్తర 1)

త్వరపడి సాధించగలిగిందేమీలేదు కాలమాన పరిస్థితులను అవగాహనచేసికొని ఆలోచించి ముందుకు సాగిపోండి మంగళ, బుధవారాలు మీకు అనుకూలంగా ఉండి కొంతప్రయోజనాన్ని పొందజేయగలవు ఆర్థిక వ్యవహారాలలో వృథా ఖర్చులకు గురికాకుండా సాధ్యమైనంత పొదుపరతనం అవలంభించటం మంచిది, ఆర్థిక లోపంవల్లనే మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు గూడా చిక్కులు పొంది,మీకు చికాకు కలిగించ అవకాశాలున్నాయి. స్వేచ్ఛలేమను, కోర్టు వ్యవహారాలు తలపెట్టక పోవటంవలన మీ గృహ సంబంధ విషయాలలో మీ కుటుంబ వ్యక్తులతో కొన్ని అభిప్రాయ భేదాలు కలిగినప్పటికిన్ని, ఎదో విధంగా సర్దుబాటు చేసికొని ముందడుగు వేయటం అవసరం గాగలదు

మకరం

(ఉత్తరాషాఢ 2 3 4 శ్రవణం ధనిష్ఠ 1 2)

ఈవారం ఆరంభం రెండురోజులు మినహా మిగతారోజులు మీకు శుభప్రదము మీరుచేసే ప్రయత్నాలు స్పష్టంగా కొనసాగి విజయం పొందగలవు వారారంభంలో మటుకు సర్వవ్యవహారాలలోనూ కడుజాగ్రత్త మెలగటం చాలా అవసరం. లేనిచో చిక్కులపాలు కావలసి రావచ్చు ఆర్థికంగా రాబడి పుష్కలంగా ఉండటంవల్ల మీ గృహావసరాలకుగాని, మరి ఇతర వ్యవహారములకుగాని ఆలోచించవలసిన అవసరం లేకుండా గడచిపోగలదు మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు సహితం త్వరితగతిని వురోభివృద్ధిచెంది తగులాభాలను తెచ్చిపెట్టగలవు స్వేచ్ఛలేమను కోర్టు వ్యవహారాలు సమాప్తం ప్రయోజనకారి కాజాలవు మీ గృహ సంబంధంగా వలాంటి చిక్కులు లేక కుటుంబ వ్యక్తులతో సామరస్యం పొంది సుఖపడగలరు మీ బంధువులు, మిత్రులు, మీ అవసరసమయాలలో సహాయం అందజేసి మిమ్ములను ఆనందపరచగలరు. మీ ఆరోగ్యం విషయంలో కొంత శ్రద్ధ చూపటం అవసరం. కాని మీ కుటుంబ వ్యక్తుల ఆరోగ్యం తృప్తికరంగా ఉండగలదు.

కుంభం

(ధనిష్ఠ 3 4 శతభిషం పూర్వాభాద్ర 123)

వారమధ్యాంతర భాగంవరకు ఎవో కొన్ని అకస్మాత్తు అవాంతర పరిస్థితులు మీ కార్యకలాపాలలో ఎదురుగావచ్చు అయినా నిరుత్సాహపడవలసిన అవసరం లేదు వారాంతంలో రెండు రోజులు మీ కత్యంత అనుకూల సమయము. గాని ముఖ్య కార్యాలను మరో వారానికి వాయిదా వేసికొని నిత్యకృత్యాలలో నిమగ్నులై కాలంవెళ్ళబుచ్చటం మంచిది ఖర్చులను సాధ్యమైనంత వరకు తగ్గించుకొని జాగ్రత్తగా వాడుకోటం అవసరం లేనిచో మీ గృహావసరాలకు సహితం ఇబ్బంది పడవలసి రావచ్చు మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలుగూడా కొన్ని అడ్డంకులవల్ల అభివృద్ధి పొందజాలక వ్యధకలుగ జేయవచ్చు స్వేచ్ఛలేమను కోర్టు వ్యవహారాలు ఏమాత్రం ప్రయోజనకారిగా కాజాలవు. గృహసంబంధంగా ఏదో సమస్యలు ఎదురై కుటుంబ వ్యక్తులలో పొత్తు కుదరక సుఖపడలేక పోవచ్చు. బంధుమిత్రుల నుండి సహాయాన్ని ఈ వారం అపేక్షించకపోవటం మంచిది మీ కుటుంబ వ్యక్తుల ఆరోగ్యం సంతృప్తికరంగా ఉండగలదు కాని మీ ఆరోగ్య విషయంలో వారం మొత్తం శ్రద్ధచూపటం అవసరం.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

సూటిగా ఆలోచించి ఏ పనినైనా ఆరంభించటం మంచిది. పరిస్థితులను సరిగ్గా అవగాహన చేసికొని ముందడుగు వేయండి. వారారంభంలో రెండు రోజులు మాత్రమే మీ కనుకూలము. ప్రస్తుతానికి ఆశించిన, రావలసిన డబ్బు సరి అయిన వేళకు అందటంవల్ల సక్రమంగా మీ సర్దుబాటు చేసికోగలరు. మీ వృత్తి ఉద్యోగవ్యాపారాలు క్రమంగా అభివృద్ధిచెంది లాభాలను ప్రసాదించగలవు. వారారంభంలో స్వేచ్ఛలేమను కోర్టు వ్యవహారాలు లాభదాయకంగా ఉండగల అవకాశంఉంది. వారారంభంగా కుటుంబంలోని వ్యక్తులలోనూ బంధు మిత్రవర్గంతోనూ ఆనందంగా కాలం గడవగలదని చెప్పవచ్చు మీ ఆరోగ్య విషయంలోనూ మీ కుటుంబ వ్యక్తుల ఆరోగ్యం విషయంలోనూ వారం మధ్య భాగంలో కొంత జాగ్రత్త వహించటం మంచిది.

ధనుస్సు

(మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1, మీ ఆశయం సిద్ధికై ఈ వారం ముందుకు సాగిపోండి కాని ఆ ఆగ రెండు రోజులు మీకు అనుకూలంగా ఉండగల సావకాశంలేదు సాధ్యమైనంత త్వరలో మీ పనులు ముగించటం మంచిది మీ పై అధికారులతోగాని, ఇరుగుపొరుగువారితో గాని వ్యవహరించే ప్రతి విషయములోనూ తొందరపాటు లేకుండా జాగ్రత్తవహించటం మంచిది ఆర్థికంగా ఆదాయం సమృద్ధిగానే ఉండటం వల్ల, మీ గృహావసరాలకు గాని, మరి ఇతరములకుగాని చింతించవలసిన అవసరంలేకుండా హాయిగా గడచిపోగలదు మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు అభివృద్ధిని సూచించగలవు గాని ఫలితాన్ని కలుగజేయలేకపోవచ్చు స్వేచ్ఛలేమను, కోర్టు వ్యవహారాలు అనుకూలంగావు గృహావసరాలలో మీ కుటుంబ వ్యక్తులతో భేదాభిప్రాయాలు కలుగటంవల్ల సుఖపడగల అవకాశంలేదు అయితే బంధుమిత్రుల సమతులతో హాయిగా గడుపగల సావకాశం ఉంది. వారాంత్య భాగంలో మీ కుటుంబ వ్యక్తులయొక్క ఆరోగ్యం గూడా కొంత శ్రద్ధ చూపవలసిరావచ్చు

కన్య

(ఉత్తర 2,3,4, హస్త చిత్త 1.2)

మీ ఆశయ సిద్ధికై చేసే ప్రయత్నాలలో ఉత్సాహంగా ముందుకు సాగిపోండి. విజయం తప్పకుండా పొందగలరు. అయితే తదవసరంలో విశేష శ్రమ చేయవలసి రావచ్చు వారమధ్య భాగంలో ప్రయత్నాలలో కొన్ని ఆటంకాలు గలిగి ఆందోళన కలుగజేయవచ్చు కాబట్టి సర్వవిధాల జాగ్రత్త గలిగి ఉండటం మంచిది వారంమొత్తం మీద శుక్ర శని వారాలు చాలా శుభప్రదమైనవి అర్థికంగా గృహావసరాలకు గాని వ్యాపారావసరాలకుగాని ఇబ్బంది పడవలసిన అవసరంలేకుండా ఏదో విధంగా ఎప్పటికప్పుడు డబ్బు చేతికందటంవల్ల జరిగిపోగలదు. మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు సరికొంగా అభివృద్ధి పొంది లాభాలను తెచ్చిపెట్టగలవు. వారాంత్యంలో స్వేచ్ఛలేమను కోర్టు వ్యవహారాలు గూడా లాభకారి కాగలవు. బంధుమిత్రుల సహకారం సంపూర్ణంగా మీ కార్యకలాపాలలో ఉండి మీరు తృప్తి పొందగలరు. మీ కుటుంబ వ్యక్తులతో సామరస్యం పొంది మీ గృహ వాతావరణం గూడా సుఖంగా గడవగలరు. మీ ఆరోగ్యం తృప్తికరంగా ఉండగలదు మీ కుటుంబ వ్యక్తుల ఆరోగ్యవిషయంలో వారమధ్యభాగంలో కొంత శ్రద్ధచూపటం అవసరం గాగలదు

తుల

(చిత్త 3.4. స్వాతి విశాఖ 1.23

అనవసరపు ఇతర బాధ్యతలను మీపై పెట్టుకొని వృథా శ్రమపడకండి. మీ నిత్యకృత్యాలలో నిమగ్నులై సక్రమంగా నెరవేరుస్తూ తృప్తిపడండి ఆర్థిక వ్యవహారాలు ఈ వారం సమంత సుగమంగా ఉండగల అవకాశంలేదు సాధ్యమైనంతవరకు ఖర్చులను తగ్గించుకొని జాగ్రత్తగా మెసలటం మంచిది మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు సహితం ఏవో కొన్ని ఆటంకాలకు గురియై అభివృద్ధి పొందజాలక మీకు ఆందోళన కలుగజేయవచ్చు కోర్టు వ్యవహారాలు స్వేచ్ఛలేమను మీకు ఈ వారం ప్రయోజనకారిగాజాలవు. ఆది సోమవారాలలో యంత్ర పరికరాలవల్లగాని, ప్రయాణాలలోగాని ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్త వహించటం మంచిది. మీ పై అధికారులతోగాని, తోడివారితోగాని వ్యవహరించేటప్పుడు ఆవేశం పొందకుండ సామరస్యంగా ఉండగలందులకై ప్రయత్నం చేయటం అవసరం భేదాభిప్రాయాలు గలుగటంవల్లగాని, అనారోగ్య కారణాలవలగాని ఈ వారం గృహసంబంధంగా సుఖపడగల అవకాశాలు లేకపోవచ్చు. మంగళ, బుధవారాలు మీకు అనుకూలమైన రోజులు

వృశ్చికం

(విశాఖ 4; అనూరాధ జ్యేష్ఠ)

మీరు తలపెట్టేకార్యాలలోనూ, చేసే ప్రయత్నాలలోనూ విజయం పొందటం తథ్యమే అయినా నిశ్చింతాంగా శ్రమ చేయటం తప్పకపోవచ్చు. ఈ మధ్యాంతర భాగంలో కడు జాగ్రత్త వహించటం అన్ని విధాల శ్రేయోదాయకం మీ ప్రయత్నాలకు ఆటంకాలు కలిగి మీరు నిరుత్సాహ పడగల అవకాశాలు కలుగవచ్చు. అర్థికంగా అధికమైన ఖర్చులు కలిగి ఇబ్బంది పడవలసిన అవకాశం ఉన్న, ఆర్థికమైన ఇబ్బందులు, కలిగి గృహావసరాలకు సహితం చిక్కుపడగల పరిస్థితులు కలుగవచ్చు ఆర్థికమైన లోటువల్ల మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు వెనుకబడి ఆదుర్దా కలుగజేయగల అవకాశాలున్నాయి. ఈ వారం స్వేచ్ఛలేమను కోర్టు వ్యవహారాలు తలపెట్టక పోవటం మంచిది గృహసంబంధముఖ్య విషయాలపై అభిప్రాయభేదాలు కలుగటంవల్లగాని, ఆపోహలవల్లగాని మీ కుటుంబ వ్యక్తులతో సామరస్యం కుదురక సుఖపడలేకపోవచ్చు. బంధుమిత్రుల యొక్క సహాయంపై ఆశపెట్టుకోక పోవటంమంచిది. వారమధ్యంలో మీ కుటుంబవ్యక్తుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపటం అవసరం కాగలదు.

మీ ప్రశ్నకు జవాబు

1. బ.వేం. గుప్త – నిడదవోలు – అగుపు
2. కె ఉమారాణి-ఇమామ్‌బావిడి-1966 లో
3. కె రమేశ్ – ఇమామ్‌బావిడి – చదవగలడు.
4. కె పి. కమలాదేవి-శివాజీనగర్-1978 లో
5. రేణుబాయి – సికింద్రాబాద్ – ఉన్నది
6. వి. రామస్వామి – కైకలూరు-అవకాశంఉంది
7. యం.మార్కండయ్య-ధనవాడ-అగుపు.
8. వి. బాలస్వ–ధనవాడ–అగుపు.
9. కె. శ్రీనివాసులు – ధనవాడ – అవకాశంఉంది.
10. ఎ.చక్రవర్తి-ఖమ్మం-పోవును.

కూపను

పేరు	....	....	....	....
జనసస్థలము, సమయము. తేదీ	....	....	....	....
ప్రశ్న వ్రాయుచున్న సమయము, తేదీ	....	....	....	....
ప్రస్తుతపు వృత్తి, మరియు చిరునామా	....	....	....	....
ప్రశ్న	....	....	....	....

(మీ జాతక చక్రము ఉన్నయెడల దానితో జతపరచండి)

కథాగాన ప్రకాశిక

(శివ పేజీ తరువాయి)

పోక్తములు వాడబడుచున్న విశేషము యొక్క ప్రయోజనమందు అతర సంబంధితమైన కాలమునందుఅఘుద్రుత అనుద్రుతాదులను సూచించుట యందును ఏ స్వల్పమైన వ్యత్యాసము లేకుండ ప్రయోగించుట లయయతియు అటుల ప్రయోగించువాడు లయకాడనియు అనబడును.

లయః సామ్యం అని నిఘంటువు చెప్పుటచే సమానార్థకములు. లయను అనుకూలించియే గాని నృత్య వాద్యములు ప్రవర్తించును. ఈ మూడును అరంభించుట ముగియుట లయనమవరించియే నుగుటచే "లీయం తే నృత్త గీతయోః స్మిన్నితి లయః"అని శాస్త్రకారులు నిర్వచించిరి.

తాళలయల గూర్చి వరాహపురాణమునందు

"తాళాదిశాంప్య నినదం కుర్వన్ విష్ణు గృహే నరః
యత్ఫలం లభతే రాజన్ శ్రుణుష్వ గదతో మమ
సర్వపాప వినిర్ముక్తో విమానశత సంకులః
గేయ మానశ్చగంధర్వై రిష్టువాసహ మోదతే"

రాజా హామాటపిను! తాళము మొదలైన కంచుతో చేయబడ వాద్యము సుప్రసిద్ధమందిరమున ప్రయోగించు వానికి కలుగు ఫలమును గూర్చి చెప్పుచున్నాను! అతడు ఈ జన్మలో చేసిన పాపములనియు పోయి అనేక విమానములు తన చుట్టును డగా గంధర్వులు పాడగా విష్ణులోకమున పొంది అచట శ్రీ మహావిష్ణువుతో కూడి ఆనందము పొందును.

"వివాహాద్యాది శబ్దేన ద్వార సోద్ఘాటనం మమ
మహాపరాధం జానీయాత్ దాతారి శతం మమ్మపియే
ప్రేయసి! భేరిముఖ్యధ్వనులు తెలియే నామందిరము యొక్క ద్వారమును తెరచుట ముప్పది రెండవదైన గొప్పతప్పుగా తెలియవలెను ఇట్లనుటచే మొదటనుండి అవధారములుగా చెప్పబడిన అనేక ములు పరాహపురాణమున చూడగను, అదే తాళ ప్రయోగ విషయమున గూర్చి.

"శంపాతాళ ప్రయోగేణ పన్ని పాతేన వాపునః
నవవర్ష సహస్రాణి నవవర్షశతాని చ
కుబేర భవనం గత్వా మోదతే వైయథేచ్ఛయా
కుబేర భవనాద్ భ్రష్టః స్వేచ్ఛంది గమనాలయః
శంపాదిజాల సంపాతై ర్మనులోకం గచ్ఛతి"

శంపా (ఝంపా) తాళమును గాని మునందు ప్రయోగించుట చేతనూ తాళ అశుద్ధియే విశేషమున భావించుటేతను తొమ్మిదివేల తొమ్మిది వందల సంవత్సరములు కుబేర భవనమును పొంది ఇష్టానుసారము సంతోషించును. కుబేర భవనమును విడిచినవాడు స్వేచ్ఛగా జన్మించి శంపాతాళము మొదలైన తాళములను భావించి వాటి యొక్క లోకమున చేరును.

కథాగానమున తాళలయానుసరణము విధివిహితము. వాద్యతాళ ప్రయోగములు, నృత్యము, గానము మహిమా న్వితమైనవి.

వాద్యమును గూర్చి

"వాదిత్రవ్య (ద్యామి సచ్ఛ్రుతి ణుష్ట వసుంధరే
ప్రాప్తవాన్ మాన పూయేన దేవేభ్య సమతాం స్వయం
వసుంధరా! వాద్యములయొక్క ఫలమును చెప్పెదను వినుము? మనుష్యుడు దిరిచే దేవతలతో సమస్థితిగతులు కలవాడగును.

ఇక కథాగానమునుగూర్చి

"యస్యగీత్రవ్య శబ్దేన తరేత్సంసార సాగరం"

"భగవద్గుణాను వర్ణనా పరమైన గానముచే సంసారమనే సముద్రమును తరించును ఇట్లనుచే జన్మరాహిత్యము కలుగునని భావము

అనుకూల వాద్యధ్వనులతో నృత్య మొనరించుచు దేయుకథాగానము వైదికమగా ఇప్పటికి గుర్తించితిమి

పురాణములయందు వాక్యము నొప్పియు వేదబోధ ననుసరించి ప్రమాణముగా స్వీకరింపతగినవేకాని కేవల కల్పితములు కావు. అనతమైన అమాయకమును శాఖలుగా విభజించిన వేదవ్యాసమహర్షియే అమ్మాయోర్థి బోధకములుగా దుసనినిమిది పురాణములు. ఉప పురాణములను వ్రాసినవాడు పురాణ వచనములు కొన్నింటిని యథాతథముగానే ఉంచినట్లుమా వ్యాసవచనము ననుసరించియే తెలియవచ్చును వాద్యమును గూర్చియు విష్ణుధర్మోత్తరమున వేదవ్యాసభగవానుడు చర్చించుట జరిగినది. శ్రీ వ్యాసపౌత్రుడు ముద్రమున లభించినవన్నియు రత్నములే ఎవ్వరి కేజాతిరత్నము కావలెనో దానిని వారు వెదకికొని తృప్తిచెందుదురు.

వాద్యము ప్రాముఖ్యము

"తతఆనద్ధ సుషిర ఘనానీతి చతుర్విధం
తతో వీణాదికం వాద్యం ఆనద్ధం మురజాదికః"

అని చెప్పబడుటచే వీణ కాండవీణ మొదలగు తంత్రివాద్యములు తతవాద్యములయియు భేరిమృదంగ ముఖాదులు ఆనద్ధ వాద్యములనియు రంధ్రములు కలిగిన వేణువు మొదలైనవి సుషిరవాద్యములనియు కంఠతో చేయబడిన తాళములు మొదలైనవి ఘన వాద్యములనియు ప్రసిద్ధములుగా నున్నవి.

ఈ నాలుగువిధములైన వాద్యము లను గూర్చి శాస్త్రకారులు బహువిధములుగ వివరాడోవర్ణించి వాద్యవిజ్ఞానము ప్రసాదించిరి. భారతీయ విజ్ఞానము ప్రపంచమున గురుపీఠ గౌరవము పొందినది. పదార్థ జాలమంతయు శబ్దమువ్వారా దోర్కొతక మగు చుండుటచే శబ్దమే ఆప్తుడనియు శబ్ద ప్రమాణమగు వేదమే ఆప్త ప్రమాణమనియు భారతీయులచే విశ్వసింపబడినది. ఇట్టి ఆప్తప్రమాణమందు 'య వీణాయాం గాయంతే తే ధన్యనయః" (ఛాందోగ్యోపనిషత్తు) మరియు

"చర్మావధిందంతి పాప్మానమే వైపామవధిందంతి
ఉదకు భానధినిధాయ పదో మార్జాలీయం పరిన్యత్యంతి"

(తైత్తిరీయ సంహిత 7వ అష్టకము

"నకళభువనమోద స్థాపనాయ ప్రజావాం
నిఖిలసురగణానాం సంతతం రక్షణాయ
గగనతల విహారధ్యాన భేరీ విలాసం
త్రిపురహరణ పత్నీశాస బాత్తాడయామి"

సర్వభువనముల యందు సంతోషమును సమకూర్చుటకును సరళసరళములను సంరక్షించుటకును గగన తలమున విహరించువారు ధ్యానము చేయుచుండుమైన భేరి అనువాద్యమును వరమేశ్వరియొక్క ఆజ్ఞచే మ్రోయించుచున్నాను"

ఈ విధముగా నిగమములయందును ఆగమములయందును స్మృతి పురాణేతిహాసముల యందును తత ఆనద్ధాదివాద్యవిశేషము పేర్కొనబడెను.

కథాగానమునందు ముఖ్యముగా పైన చెప్పబడిన నాలుగు విధములైన వాద్యములు ఉపాంగములుగానుండుటకు సంప్రదాయము. ఇందు మృదంగము తాళలయ యందు గర్భితమైన కాలభాగములను ధ్వన్యాత్మకముగా ప్రవర్తించి గేయభావములను ప్రజారంజకముగ ప్రవహింపచేయును. కుండ(లఘు) వీణయను వాద్యము (ఫిడేలు) గానమును నియమముగా ననుసరించుచు శ్రోతలు శ్రవణమునందు మక్కువ కలుగ చేయుటయేగాక గాయకునకు ప్రియమిత్రునివలె సహకరించి విశ్రాంతిని కలిగించును. సుషిర వాద్యము వేణువు అనునది, గానము శృంగార రసాత్మకముగనుండు నప్పుడు అట్టి భావమునకు పుష్టిని జేకూర్చుధ్వని విశేషములందు గానమును అనుకరించుచు శ్రోతల ప్రియముగనుండును, మనవాద్యము గానవాద్య నృత్యముల యొక్క స్థితి, గతులనుసరించుచు మృదంగమునకే మురజ మర్దలము మొదలగు పేర్లున్నవి. అవి రూప భేదముల ననుసరించి అలింగ్యము అలింగ్యము పణవము గోపుచ్ఛకము. హారితకి యవాకృతికము దర్దురము ఊర్ధ్వకము మొదలైనవి.

మృదంగమునందు పలికింపబడు శబ్దము వాదకుని హస్త సంయోగము నను సరించియుండును. స్వరములు వినువరించు ధ్వనివిశేషములు వాద్యమునందు వాదక ప్రజ్ఞా విశేష సంభవములు. అల్లోప్యనులు సోదీరముగ వెలయుటయు మురజయందు కూడ. వాద్య నానద్ధ విషయము గూర్చి విష్ణు ధర్మోత్తర పురాణము దు అష్టదశాధ్యాయమునందిట్లు చెప్పబడెను

కరతల ఈయతులు ముగజ దక్షిణ భాగమందును మధ్య ఈ కరతలములు వామ భాగమందును, గద అనునవి హామభాగోపరితలమున దుకణలపై అనునవి (అలింగము దీతితో కొట్టి మరల దేనిని యెత్తకుండు మొదలగు క్రియలయందును. ఇటు ఖఘుధలకు రేఫయోగము చేతను హత్తధలకు ణల ధవ యను వాటితో యోగిచుట చేతను సమముగా హస్తములుంచుట కఠినముగ కొట్టుట తెలికొట్టుట, ఎడమ కుడిభాగములందు కరమున దలి యనేకభాగము లేర్పడి మధ్యాధోభాగములయందు కలుగిన ధ్వనులు సల్లియోగము అనబడును. పాణి ప్రయోగ విషయము సమపాణి అర్థపాణి అర్థార్థపాణి ఏకపాణి యనునవియు మరియు హస్తద్వారు ప్రదేశిని ప్రవాహ శబ్దములను ఘనగడర ఇత్యాద్యర్థి పాణి ప్రయోగాలు ముఖ్యమైన స్వానుభవముచేతను శాస్త్రప్రమాణము ననుసరించి గహింపవలెను.

ఇటి వాద్యధ్వని విశేషములు గానము చేయు సమయమునందును గాని వినుచు సమయమునందును గానరసభావోద్భవ కరముగ నుండును.

కరుణ వీరరౌద్రాద్భుతక సాహిత్యము గానములెప్పుడును వాద్యము తత్ప్రధానాంగముగ నుండుట కథాగాన రసజ్ఞులు తెలియదురు. కథాగానమున మురజవలెనే తంత్రీవాద్యము కూడ అవశ్యకమైనది. ఒకకథ పదినిమిషములలో చెప్పతగినదగుచో దానినే పౌర్వత్రిక రూపమున శ్రోతృప్రియముగా అరువదినిమిషముల సేపులో చెప్పతగినదగును. కథకు గాన వాద్య యోగమున మహత్తు సంభవించి బహుసానాపేక్షణీయ మగును.

కథాగాన ప్రయోగమునందు సామన్యముకలుగుటకు గాయకుడు వాదకుడు సాధ్యానము చేసియుండవలెను ఒకరికన్న నొకరు ప్రజల మెప్పులను గోరి చేయు స్వతంత్ర ప్రయోగము రసభంగకరముగ పరిణమించును. ఐక్యమునకలు సామరస్యము గాయకునకును శ్రోతకును ఫలప్రదమైనదగును.

సంవత్సర ప్రమాణమునకు గవామయనము అను పేరుకలదు (361) మూడు వందల అరువదియొకరోజు అగు ఈ క్రతువునందు మధ్య ఒకరోజు 'విషువత్' అనబడును. ఇది బాలా ముఖ్యమైనది, అట్లే రెండవ 180 రోజులలో 179 దవ దినము ఉపాంత్యము అందురు అనగా రేపటి క్రతువుపూర్తి యగును కనుక దానికి ముందుగలరోజు ఈ రోజున మహావ్రతము అను నొక విశేషక్రియ జరుగును. అపుడు ఉద్గాతలు బంగారుముల ఎత్తుగల్గి మేడెక్కెతో జేయబడిన పీటపై కూర్చుని గానము చేయవలసియున్నది. "హోతా" అనవడు ఊరేయిలో కూర్చుని శాంతాయిలో 'ఓం' అని ఉచ్చైర్గానమొనరుచు ఈ గానమునకు నిష్కేవలియని పేరు. అధ్వర్యుడు 'ఓం' అనుచు వినును. అపుడది ప్రతిగరమనును.

"ఓ మిత్వధ్వర్యుః ప్రతిగరం ప్రతి గృణాతి" (తైత్తి) మైత్రా) వరుణులును తక్కిన వారునుదర్శనములపై నువవిష్టులై యుందురు. ఒకరు వీరిని ఉగ్గడించును. మఱి యొకడునిందించును అనేకులు సంభాషణములు యథాచిత్తముగా పల్కుచుందురు. రథముల నధిష్ఠించి రాజపుత్రులు ధనుర్ధరులై యజ్ఞశాలను చుట్టి చరించుచుందురు. శాలలో మార్జాలీయ ప్రదేశ సమీపమున 8 మంది అవివాహితులను దాసీలు జలకుంభములను తీసికొని స్నాత్రము చేయుచుందురు. యజమాని భార్యలు ఆ సమయమున ఉద్గాతకు అనుకూలముగ వీణలను మ్రోయింతురు. అపుడది నూరుతీవలు కలిగిన వీణ "మహావీణ" అనబడును. ముఖవీణయు (మోర్సింగ్) కాండవీణ (ఫిడల్) అనబడు వాద్య విశేషము మ్రోయింపబడుచుండును. అపుడు "భూమీదుందుభిని మ్రోయింతురు.

ఈ భూమీదుందుభి అగ్నేధ్రి మంటపమునకు పశ్చిమ భాగమున నేలయందు ఒక రంధ్రమునేసి దానిని చర్మముతో మూయుదురు. చుట్టును పాతినకొయ్యమేకులాధారముగా ఈ చర్మము మీ రంధ్రముపై దిగిసియుండి ధ్వని చేయుటకు అనుకూలముగా నుండును. ఇట్టి భూమీదుందుభిమ్రోయు పమయము మిక్కిలి పవిత్రమైనది. ఆ వాద్యధ్వని శ్రవణము సర్వపాపహారముగా భావింతురు.

ఈ విధమైన యాజ్ఞిక సన్నివేశమును గూర్చి

"చర్మాణ్యభిధ్రువంతి పాప్మానమేవైతా మవధ్రువంతి ఉదకుంభానధి నిధాయ పదోమార్జాలీయం పరిన్యత్యంతి పదా నిఘ్నతీః" (తైత్తి, సంహిత 7 అష్టముల)

అట్లు చెప్పబడుటచే భూమీదుందుభి యొక్కరూపాంతరములే ఆనద్ధ వాద్య విశేషములైనవి. అందు దుందుభి మృదంగములనునవి సహాతన వాద్యము

కలలో దొంగలు

(శివ పేజీ తరువాయి)

కాని జాహ్నవి సమాధానం ఇంకా ఆశ్చర్యాన్ని కలిగించింది

"సుజాత ధ్యేయం.... నేనే ప్రేమించలేకపోతున్నాను.... పడకోలో! వెళ్ళిపోయింది

సుజాత కళాశాల అయోమయంగా ఉంది పాడు ఆలోచనలకు తనమీదే విసుక్కొని నిద్రపోవటానికి ప్రయత్నించింది.

"సుజా